# దానములు

ఇయ్యవలయునను నిశ్చయముచే దన కుపకారికాని వానికైనను దేశకాల పాత్రము లాలోచించి చేయుదానము సాత్త్వికమని యుఁ, బ్రత్యుపకారమునకుఁగాని ఫలము నుద్దేశించి కాని మనసునఁ గష్టపడుచుఁ జేయుదానము రాజసమనియు దేశకాలపా త్రల వివేచనలేక గౌరవసత్కారశూన్యముగఁ జేయునది తామసదానమనియు గీత అ. 17 శ్లో. 20, 21, 22 ములలోఁ జెప్పఁబడి యున్నదికదా! ఈముత్తెరంగుల యీవిలో మొదటిది ముఖ్యము; రెండవది సకృత్తు; మూడవది సర్వసాధారణమును.

సాత్త్వికుడు ఫలము నేమాత్రము గోర కున్నను ఆయా దేశకాల పాత్రలనుబట్టి ఫలము కలిగియే తీరునని ఋజువుసేయుటకే క్రింది కథ వ్రాయఁబడుచున్నది. ఇది జరిగినదే. ఆంధ్ర దేశములోఁ నక్కడక్కడ పెద్ద లీనాటికిని జెప్పుకొనుచున్నదే !!

అజ్జాడ అన్నయ్యగారని యొక బ్రాహ్మ ణుడు. ఆతని బిడ్డలను గురించి మానాయ నమ్మ నాతో నేమియుఁ జెప్పియుండ లేదనియే నాకు బాగా జ్ఞాపకము; కాని యాతఁడు మాత్ర మన్నప్రదాత—కాదు—నిరతాన్న ప్రదాత !!

ఒకనాటి రాత్రి యాదంపతులు భుజించి పడుకొనియుండిరి. అది వర్షకాలము. ఆనాఁడు నారాత్రివర్షము కురియుచునే యుండెనట కాని ధారాపాతముగా మాత్రముకాదు. అట్టి సమయమున నెక్కడనుండియో "అన్నయ్య బాబో—రోణ్ణాళ్ళనుండీ అన్నంలేదు—యిక్క డంటుకున్నాను రక్షించుబాబో" యని యొక యార్తనాద మాయజమానుని చెవిఁ బడినది. నప్పునలేచి మరల మరల విన్నా డాతఁడదే యేడుపు!! అది యెచటినుంచి? ఒకమాలవాడు కుష్ఠరోగి!! కాళ్లేతులు లేనివాడు కన్నులుగూడఁ జిన్నగాఁ గనఁ బడవు—అలాటివాఁడు—ఏరుదాటి వచ్చుచుం డగా నకస్మాత్తుగఁ బ్రవాహమువచ్చి యొక యిసుకదిబ్బమీద నాటుకున్నాడు. అట్టి వాని దాయేడుపు!! అన్నయ్యను వాడును వాని నన్నయ్యగారు నొకరినొక రెరుగుదురు. "ఔనదివాడే—నిన్న మొన్న రాలే దన్నాని" కనుకున్నాఁడన్నయ్య. వెంటనే భార్యను లేపి యింత చద్దియన్నమును ఆవకాయముక్క లును గిన్నెలోఁ బెట్టి గుడ్డను మూటగట్టుకుని యామూట నెత్తినిఁగట్టుకొని పట్టుపాగాను రొంటఁ బెట్టుకొని గడ్డిబొత్తు నిప్పంటించి చేతఁ బట్టుకొని బయటఁ బడ్డాఁడు!! భార్య "కూడావస్తా"నన్నది; కాని 'వొ'ద్దన్నాఁడు. ఎంతదూరము కనక! ఇదిగో యేరు! మహా యెక్కువైతే పీకబంటిలోతూ! అంత కెక్కువ యెప్పుడూ రాదేరు—"అరగంటలో రానటే" అని బిరబిర నడచిపోయినాడు. అటుపైరు

వాత నామాటే మరచిపోయాడు. లోకమున కిట్టిదంతయుఁ గానలయునా!

కొంతకాలమునకుమాత్ర మాయింటనొక హత్యజరిగినదట: అమ్మగా రావకాయకుండలు తిరగవేయుచుండగా నామె మెడలో నుంచిన రవలజిగినీనాను శీలజారి కయూరుఁగాయకుండలోఁబడినది. అది యామె గమనింపలేదు. తరువాతఁగూడ నావిషయమై యా దంపతు లంతగాఁ బాటింపను లేదు. 'ప్రాప్తంలేదు_ పోయిం'దనుకున్నారు. కాని వారిదయ సంపాదింపగోరిన మహాత్ములు మాత్ర మూరకుండలేక వంటవానిపై నను మానపడి వానినొంటిగ నేటియొడ్డునకుఁ బిలచికొనిపోయి తన్నిరి. అప్పు డేదెబ్బ యెక్కడఁదగిలినదో కాని వాడు 'హరీ' యన్నాడు పాపం!

అదికూడ లోకమున కేమియవసరము? పట్లోపడి కొట్టుకుపోయుంటాడేమో—లేకుంటే యేంవైపోతా'డనుకొన్నారు నలుగురునూ. 'ఏయుంటుం' దనుకున్నా రందరివలెనే అన్నయ్యగారును. కాని యప్పటినుంచీ యదేమి చిత్రమో—ఆ యాలిమగల కన్నము పురుగులవలెఁ గనఁబడ నారంభించినది. మందుమాకులును మంత్రతంత్రాదులు నెందుకును బనికిరాకపోయినవి!! 'అవశ్యమనుభోక్తవ్య' మనుకున్నారా యిద్దరును.

అనంతర మొక సిద్ధుఁ డాయింట సన్నిధియై యీసమాచారము విని జాలిపడి యోజింప మొదలిడెను. ఒకమండలము అనగా 40 నాళ్లు సమాధిలోనుండి యవ్వల నాత డన్నయ్యగారితో నిట్లనెను:—అయ్యా యిది బ్రహ్మహత్యా పాతకఫలము!! ఇది తొలగించుకొంట కొక్కటేగతి:—ఆ వాఁ డా రాత్రి మూలవాని కన్నము బెట్టిన సుకృతమును ధారపోయుట.

అది వినఁగానే అన్నయ్యగారు 'అయ్యా, నాకు ఫలాఫలజ్ఞానంలేదు. ఉన్నాదంటున్నారు మీరు. సందేహాస్పదమైన యిటువంటిదానిని ధారపోయడపు సంకల్పం నేను చేయలేను. ఆ పాపఫలంకూడా అంతే? నేను కావాలనలేదు; వొచ్చిందైతే!! దాన్ని పొమ్మనడానికి నాకధికారంలేదు' అన్నాడు!!

ఆ మాటలు పూర్తియైనవో లేదో అచటనే యెదుటనున్న రావిమాను అకస్మాత్తుగ ఫెళఫెళమని విరిగిపడ్డది. ఆనాటినుండి యా దంపతు లందరితోఁగలసి తిరిగి యన్నము దినుట కారంభించిరి.

విన్నారా?! ఎ॥ కృ॥ మూర్తి.